
# మనం భిన్నమైన వ్యక్తులం



ఆశిష్ రాయిచూర్

**ఉచిత పంపిణీకి మాత్రమే**
ఆల్ పీపుల్స్ చర్చ్  మరియు వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2025

**సంప్రదింపు సమాచారం**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్‌సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give**ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న "**ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి**" పేజీని చూడండి. ధన్యవాదాలు!

**ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు**
**ప్రసంగాలు:** apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books
**చర్చి యాప్:** apcwo.org/app | **బైబిల్ కళాశాల:** apcbiblecollege.org
**ఇ-లెర్నింగ్:** apcbiblecollege.org/elearn | **కౌన్సెలింగ్:** chrysalislife.org
**సంగీతం:** apcmusic.org | **పరిచారకుల సహవాసం:** pamfi.org
**ఎ.పి.సి వరల్డ్ మిషన్స్:** apcworldmissions.org

(Telugu - We Are Different)

# మనం భిన్నమైన వ్యక్తులం

# విషయ సూచిక


1. చీకటిలో నుండి ఆయన వెలుగులోకి పిలవబడ్డాము 1

2. దేవుని వాక్యం మరియు ఈ లోక సంస్కృతుల మధ్య వైరుధ్యం 7

3. మనం భిన్నమైన వ్యక్తులం 9

# 1

# చీకటిలో నుండి ఆయన వెలుగులోకి పిలవబడ్డాము

**1 పేతురు 2:9**
**అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.**

నీవు, నేను దేవుని "*సొత్తైన ప్రజలం*". నువ్వు క్రైస్తవుడివైతే, విశ్వాసివైతే, దానికి నువ్వు అర్హుడివే! బైబిలు మనల్ని "*ఏర్పరచబడిన వంశము, రాజులైన యాజక సమూహము, పరిశుద్ధ జనము, దేవుని సొత్తైన ప్రజలమని*" పిలవడానికి కారణం ఏంటంటే, మనం తన ఆశ్చర్యకరమైన వెలుగులోకి పిలిచినవాని అద్భుతమైన గుణాలను, స్తుతులను ప్రకటించాలి, ప్రచురించాలి. కాబట్టి, క్రైస్తవులమైన మనల్ని ప్రజలు చూసినప్పుడు, మనల్ని పిలిచిన దేవుడు ఎంతటి ఉత్తముడో, ధర్మాత్ముడో, సంపూర్ణుడో చూపించవలసిన అవసరం ఉంది. మనం ఈ భూమి మీద ఉన్నది దేవుడు మంచివాడని చూపించడం కోసమే!

మనం "*చీకటినుంచి వెలుగులోకి పిలవబడ్డామని*" బైబిలు చెప్తుంది. మనం ఒకప్పుడు చీకటి వాతావరణంలో బ్రతికాం. అది మన ఆలోచనా సరళిని, ప్రవర్తనను, వ్యవహారశైలిని రూపుదిద్దింది. కాని దేవుడు దానినుంచి మనల్ని బయటికి లాగి వెలుగులోకి తెచ్చాడు. ఇప్పుడు వెలుతురు మన పరిసర వాతావరణం. అదే మన ఆలోచన సరళిని, ప్రవర్తనను, వ్యవహారశైలిని రూపుదిద్దుతుంది. మనం వెలుగై ఉన్నాము, చీకటిలో భాగం కాదు కాబట్టి, మనం నిజంగా భిన్నమైన వ్యక్తులం. ఆమెన్!

## అంధకారం–నూతన నిబంధన వివరణ
## *అది చెడు కార్యాలు చేసేవాళ్ళు దాగి ఉండే చోటు*

**యోహాను 3:19**

**ఆ తీర్పు ఇదే, వెలుగు లోకము లోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి.**

మనుషులు వాళ్ళ పనులు చెడ్డవి కాబట్టి చీకటిని ప్రేమించారు. అంటే అంధకారం చెడ్డవాటిని చేసేవాళ్ళు దాక్కోడానికి ఇష్టపడే స్థలం.

## *సాతాను యొక్క శక్తి*

**అపొస్తలుల కార్యములు 26:16-18**

**16-18 నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకుని గాను సాక్షిని గాను నియమించుటకై కనబడి యున్నాను. నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము. నేను ఈ ప్రజల వలనను అన్యజనుల వలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను. వారు చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నాయందలి విశ్వాసము చేత పాప క్షమాపణను, పరిశుద్ధపరచ బడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నుల తెరుచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.**

ప్రభువు పౌలుతో “నువ్వు ప్రజలను చీకటినుంచి వెలుగులోకి, సాతాను శక్తి నుంచి దేవుని వద్దకు తేవాలి. కాబట్టి, “*అంధకారం*” అనే పదం నిజానికి *"సాతాను యొక్క శక్తి"* ని సూచిస్తుంది.

## *ఆధ్యాత్మికంగా గుడ్డివారు*

**రోమీయులకు 2:19,20**

**19 జ్ఞానసత్యస్వరూపమైన ధర్మశాస్త్రము గలవాడవైయుండి –నేను గ్రుడ్డివారికి త్రోవచూపువాడను,**

**20 చీకటిలో ఉండువారికి వెలుగును...**

## *రక్షణ లేని వారి నివాసం*

**2 కొరింథీయులకు 6:14,15**

**14 మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్ణీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు?**

**15 క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది?**

2 కొరింథీయులకు 6:14, 15 లోని “చీకటి” రక్షణ పొందని వారి నివాసాన్ని

సూచిస్తుంది—అది అనీతిమంతుల స్థలం, అది సాతాను పరిధిలోనిది.

## *దయ్యాల సంబంధులైన అంధకార అధికారులు*

**ఎఫెసీయులకు 6:12**

**ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.**

మనం చీకటియొక్క అధికారులైన దయ్యములకు వ్యతిరేకంగా పోరాడుతున్నాం. కాబట్టి, అంధకారం  దయ్యాలు పనిచేసే ప్రదేశంగా మరోసారి సూచిస్తుంది. అది ఉండడానికి ఏమాత్రం తగిన ప్రదేశం కాదు!

## వెలుతురు–నూతన నిబంధన వివరణ

విశ్వాసులైన మనకి ఒక మంచి వార్త ఏంటంటే మనం చీకటిలోనుంచి వెలుగులోకి తీసికొని రాబడ్డాం.

## యేసే వెలుగు

యేసుని వెంబడించే వాళ్ళు చీకటిలో నడవరు.

**యోహాను 8:12**

**మరల యేసు -నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలిగి యుండునని వారితో చెప్పెను.**

**యోహాను 12:46**

**నాయందు విశ్వాసముంచు ప్రతివాడు చీకటిలో నిలిచి యుండకుండునట్లు నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చియున్నాను.**

## *ప్రభువైన యేసు యొక్క రాజ్యం*

వెలుగు ప్రభువైన యేసు యొక్క రాజ్యాన్ని సూచిస్తుంది.

**కొలస్సయులకు 1:13**

**ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను.**

## *ఆ రోజు సంబంధులు*

**1 థెస్సలోనికయులకు 5:5**

**మీరందరు వెలుగు సంబంధులును పగటి సంబంధులునై యున్నారు. మనము**

**రాత్రివారము కాము, చీకటివారము కాము.**

దేవుడు వెలుగై ఉన్నాడు. ఆయనలో చీకటి లేదు. కాబట్టి నూతన నిబంధనలో *"వెలుగు"* దేవుడు ఉన్న పరిధిని సూచిస్తుంది.

**1 యోహాను 1:5,6**
**5 మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా –దేవుడు వెలుగై యున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు.**
**6 ఆయనతో కూడా సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడచిన యెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము**

**ఎఫెసీయులకు 5:8,11**
**8 మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగై యున్నారు.**
**11 నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించుడి.**

మనం ఒకప్పుడు చీకటియై ఉన్నాం. కాని ఇప్పుడు మనం ప్రభువులో వెలుగై ఉన్నాం. మనం చీకటియొక్క నిష్ఫలమైన క్రియల్లో పాల్గొనగూడదు.

**రోమీయులకు 12:1,2**
**1 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.**
**2 మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

అదే వచనాన్ని ది మెసేజ్ బైబిల్ *"అసలు ఆలోచించకుండానే మీ సంస్కృతికి అంతగా సర్దుబాటు చేసుకోవద్దు"* అని తర్జుమా చేసింది (రోమీయులకు 12:2 మొదటి భాగం).

అనుసరించుట = వేరే రూపాన్ని, సాంప్రదాయాన్ని లేదా ఆకారాన్ని అనుకరించడం.

ఇది లోకం స్వీకరించిన ఏ విధమైన అలవాటు, పద్ధతి లేదా జీవన విధానాన్నైనా సూచించవచ్చు.

యుగం (గ్రీకులో ఐయాన్) = యుగం లేదా ఒక తరం ప్రజలు

రూపాంతరం చెందడం = మరొక రూపాన్ని ధరించడం.

విశ్వాసులుగా మనం జీవించే విధానంలో నిజమైన, విప్లవాత్మకమైన వ్యత్యాసం ఉండాలి. మనం ఒకప్పుడు చీకటి. కాని ఇప్పుడు ప్రభువులో వెలుగై వున్నాం కాబట్టి మనం తప్పక వెలుగుబిడ్డలుగా నడవాలి. "నడవడం" అనే పదం కేవలం ఎక్కడ అడుగుపేస్తున్నామో దాన్ని సూచించడమే కాదు గాని మన జీవితంలోని ప్రతిదీ అని సారాంశం. అంటే అది వెలుగులో నడిచే వారిలా ఉండలేగాని చీకటిలో జీవించే వారిలా ఉండకూడదు. మనం వెలుగులోవున్న వారివలె నడిచినప్పుడు, చీకటిలో వున్నవారికి వ్యతిరేకంగా నడవ బోతున్నాం. మనం వెలుగై ఉన్నాం, లోకమేమో చీకటి. అందుచేత వాళ్ళకి మనం వింతగా కనబడవచ్చు. మనం వాళ్ళకి గ్రహాంతరవాసుల్లా కనబడవచ్చు, వాళ్ళు మనల్ని అర్థం చేసుకోకపోవచ్చు; ఎందుకని? మనం వెలుగు కాబట్టి! మనం చీకటిలోవున్న వాళ్ళకి పూర్తి భిన్నంగా ఉంటాం.

మనం వెలుగు పిల్లలుగా నడవాలని బైబిలు బోధిస్తుంది. కాబట్టి మనం చీకటి ప్రజలకు భిన్నమైన మార్గంలో వెళ్తాం. మనం భిన్నమైన వాళ్ళం! మనం చీకటి యొక్క నిష్ఫలమైన పనులతో సహవాసం కలిగి ఉండొద్దు, కాని వాటిని బయటపెడదాం. మనం వెలుగు ప్రజలం కాబట్టి, వెలుగుకి అనుగుణంగా నడవాలి. మనం చీకటిలో వున్నవాళ్లతో ఏ విధమైన సహవాసంగాని, భాగస్వామ్యంగాని కలిగి ఉండకూడదు. మనం "ఫెలోషిప్" అనే పదాన్ని గురించి మాట్లాడినప్పుడు, మనం ఒకే 'షిప్' (ఓడ) లో ఇద్దరు 'ఫెలోస్' (వ్యక్తులు) గురించి వూహించుకోవచ్చు! మనం 'వరల్డ్ షిప్' (లోకమనే ఓడ) లోకి వెళ్లకూడదని బైబిలు హెచ్చరిస్తుంది. ఎందుకంటే మనకి చీకటిలో వున్న వాళ్ళతో ఎటువంటి 'ఫెలోషిప్' (సహవాసం) లేదు. దానిబదులు వాళ్ళని బయటపెట్టాలి. మనం మన షిప్ (ఓడ)నే, అంటే వెలుగు అనే షిప్ (ఓడ)ని నడపాలి, తోలాలి. లోకం చీకటి అనే షిప్ (ఓడ)లో వెళ్తుండవచ్చు. కాని వాళ్లతోపాటు మనం దానిలోకి దూకలేం. మనం చీకటి పనులతో, చీకటి కార్యాలతో సహవాసం కలిగి ఉండలేం. మనం వెలుగు కాబట్టి, వాళ్ళతోను, వాళ్ళు చేసే చీకటి పనులలోనూ భాగస్వామ్యాన్ని కలిగి ఉండలేం.

మనల్ని మనం లోకంతో భాగస్వాముల్ని చేసుకోవద్దనీ, దాని బదులు మార్పు చెందాలనీ దేవుని వాక్యం చెప్తుంది. "మార్పు చెందడం" అనే పదం ఇంతకు ముందు వివరించినట్టుగా, *'మెటామోర్ ఫోజ్'* అనే గ్రీకు పదం నుంచి

వచ్చింది. ఇది గొంగళిపురుగుకి, సీతాకోక చిలకకు మధ్యవున్న భేదంలాటిది. మనం లోకానికి బద్ధులమై ఉండకూడదు–అంటే ఈ లోక సంప్రదాయం, వేషభాషలు, అలవాట్లు, పద్ధతులు, జీవనశైలి, ప్రవర్తనలను అలవరచుకోకపోవడం.

మనం మార్పు చెందినప్పుడు, మనం లోకానికి నిజంగా భిన్నమైన వాళ్ళం. కాబట్టి, నీవు, నేను లోకానికి తగినట్టు ఉండలేము; మనం లోకానికి భిన్నంగా మార్పు చెందడంకోసం దేవునిచేత పిలవబడ్డాం.

# 2

# దేవుని వాక్యం మరియు ఈ లోక సంస్కృతుల మధ్య వైరుధ్యం

## మనం నివసించే సంస్కృతికంటే పై అధికారం దేవుని వాక్యానికే

మనం నివసించే ఈ సంస్కృతి వెలుగుకన్నా ఎక్కువగా చీకటిచేత ప్రభావితమై వుందని మనం అర్థం చేసుకోవాలి! మనం ఈ లోక సంస్కృతిలో కాకుండా, ఏ రాజ్యంలో భాగమో దాని సంస్కృతి అంటే వెలుగు సంస్కృతికి అనుగుణంగా బ్రతకాలి. ఈ "రాజ్యపు సంస్కృతి" గురించి మన కోసం దేవుని వాక్యంలో చెప్పబడింది. ఏదైతే ఈ లోక సంస్కృతిలో అంగీకరించబడిందో అది రాయబడిన దేవుని వాక్యానికి విరుద్ధంగా ఉండవచ్చు. కాని దేవుడు తన వాక్యానికి మనం లోబడాలని ఎదురుచూస్తున్నాడు. మనం వెలుగులో ఒకరిగా బ్రతికినప్పుడు, మనం భిన్నంగా ఉంటాం. మనం ప్రతిష్టించబడ్డ జనాంగంగా ఉండబోతున్నాం. మనల్ని చీకటిలో నుండి తన సొంత వెలుగులోకి పిలిచిన ఆయన స్తుతులను ప్రచురించే ఆయన ప్రత్యేక వ్యక్తులం అవుతాం.

**రోమీయులకు 12:2**

**మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

మనలో చాలామంది చేసేవి కేవలం మనం జీవిస్తున్న సంస్కృతిలో అవి భాగం కాబట్టి చేస్తున్నాం. మంచిదే కాని, కనీసం ఆలోచించకుండా ఈ సంస్కృతిలో అలా ఇమిడిపోవద్దని బైబిలు హెచ్చరిస్తుంది. ఇది ఎందుకంటే, మనం నివశిస్తున్న ఈ సంస్కృతికన్నా దేవుని వాక్యం ఏమైతే చెప్తుందో అది ఎంతో ప్రాముఖ్యమైంది. ఈ లోక సంస్కృతిలో ఏదైనా దేవుని వాక్యానికి విరుద్ధంగా ఉంటే, అప్పుడు దేవుని వాక్యానికి లోబడమే మన ఏకైక ఎంపిక అవ్వాలి. ఎందుకంటే దేవుని వాక్యం మన సంస్కృతిని కొట్టివేస్తుంది. అందుకే బైబిలు, *"ఈ లోక మర్యాదను అనుసరించక"* అని బోధిస్తుంది (రోమీయులకు 12:2 మొదటి భాగం).

గ్రీకు భాషలో "యుగం" అనే పదానికి వాడిన 'ఐయాన్', ప్రస్తుతకాల ప్రవర్తనను సూచిస్తుంది. నీ చుట్టూ వున్న లోకపు సంస్కృతికి తగ్గట్టు నువ్వు ఉండొద్దు. కాని, దానికి బదులు మార్పు చెందాలి. ఇది దేవుని ఆజ్ఞ, కేవలం ఒక సలహా కాదు. ఆమెన్!

# 3

# మనం భిన్నమైన వ్యక్తులం

నీవు, నేను కనీసం రెండిటిలో లోకానికి భిన్నమైన వాళ్ళం.

## మనం యథార్థత, నిజాయితీకి కట్టుబడి ఉన్నాం

లోకం యథార్థతను, నిజాయితీని పట్టించుకోదు, ఎందుకంటే అది చీకటిలో ఉంది. కాని మనం వెలుగు జీవులమని బైబిలు చెప్తుంది కాబట్టి, యదార్థతకు, నిజాయితీకి కట్టుబడి వెలుగు పిల్లలవలె మనం నడవాలి.

**1 పేతురు 2:9-12**
**9 అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును**
**పిలిచినవాని గుణాతిశయ ములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన**
**వంశమును, రాజులైన యాజక స మూహమును, పరిశుద్ధ జనమును, దేవుని**
**సొత్తయిన ప్రజలునై యున్నారు.**
**10 ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి, ఒకప్పుడు**
**కనికరింపబడక యిప్పుడు కనికరింప బడినవారైతిరి.**
**11 ప్రియులారా, మీరు పరదేశులను యాత్రికులునై యున్నారు గనుక ఆత్మకు**
**విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి,**
**12 అన్యజనులు మిమ్మును ఏ విషయములో దుర్మార్గులని దూషింతురో, ఆ**
**విషయములో వారు మీ సత్క్రియలను చూచి, వాటిని బట్టి దర్శన దినమున దేవుని**
**మహిమ పరచునట్లు, వారి మధ్యను మంచి ప్రవర్తన గలవారై యుండవలెనని**
**మిమ్మును బతిమాలు కొనుచున్నాను.**

మనం మనల్ని *"చీకటిలోనుండి తన ఆశ్చర్యమైన వెలుగులోకి"* పిలిచినవానియొక్క స్తుతులను కనుపరచాలి. మనం విశ్వాసులుగా, "అన్యులు" అంటే రక్షణ పొందని లోకంముందు మర్యాదగా నిజాయితీతో నడవడానికి పిలవబడ్డాం. ప్రజలు మనల్ని చూచినప్పుడు, మనం భిన్నమైన వాళ్ళమని వాళ్ళు తెలుసుకోవాలి. ఎందుకంటే మనం యథార్థతకు, నిజాయితీకి కట్టుబడి ఉన్నాం.

### *విద్యార్థులుగా*

ఉదాహరణకు, స్కూల్ లేదా కాలేజిలో నువ్వు పరీక్ష రాస్తుండగా ఇన్విజీలేటర్ టీ

బ్రేక్ కోసం వెళ్లాడనుకో. దానితో ప్రతి ఒక్కరూ కాపీకొట్టడం మొదలు పెట్టారనుకో. నీ పక్కన కూర్చున్న వ్యక్తి అదే చేయమని అడిగాడు. కాని నువ్వు కాపీ కొట్టడానికి, నీ పరీక్షల్లో మోసం చేయడానికి, ఇన్విజీలేటర్ తిరిగి వస్తాడనే భయంతో కాక వెలుగు బిడ్డవి కాబట్టి నిరాకరించాలి.

అలానే, ఇంటిదగ్గర నీ అసైన్మెంట్ చేసేటప్పుడు, నీ క్లాస్మేట్ చేసిన అసైన్మెంట్ని కాపీచేసి, అది నీదన్నట్టు నటించవద్దు. ఎందుకని అలా చేయకూడదు? ఎందుకంటే, నువ్వ యథార్థతకు నిజాయితీకి కట్టుబడి వున్నావు!

## వృత్తి నిపుణులుగా

వృతి నిపుణులైన మీరు కూడా మీ జీవితంలో నిబద్ధతతో ఉండాలి. నువ్వు ఒక వృతి నిపుణుడివే కాక వెలుగు బిడ్డవు కూడా; అది నిన్ను చీకటిలో వున్న ఒక వృత్తి నిపుణుడికి భిన్నమైన వాడిగా చేస్తుంది. మీరిద్దరు ఒకే రకమైన వ్యాపారంలో వుండి వుండవచ్చు, కాని పూర్తిగా భిన్నమైన ఇద్దర్టు వ్యక్తులై వుండవచ్చు. నేను నా మొదటి వుద్యోగానికి దరఖాస్తు చేసుకునేనాటికి, అప్పటివరకు, నా సమయమంతా విశ్వవిద్యాలయంలో వుండి రీసెర్చ్ చేస్తూ వున్నాను. నాకు విశ్వవిద్యాలయం బయట వుద్యోగం పొందవలసిన సమయం వచ్చినప్పుడు, అందరూ సామాన్యంగా చేసినట్టే, ఉపాధి కల్పనా ఏజెన్సీకి నా రెజ్యూమే ఇచ్చాను.

ఒక స్నేహితుడు ఇండియన్లచే నడపబడుతున్న న్యూ జెర్సీలోని ఏజెన్సీకి నన్ను పరిచయం చేశాడు. అందుచేత వాళ్ళు వాగ్దానం చేసిన ప్రకారం నేను తేలిగ్గా మంచి వుద్యోగం పొందుతాననే ఆశతో నా రెజ్యూమేని ఇచ్చాను. ఆ తర్వాత నాకు వాళ్ళ దగ్గరనుండి ఒక కాల్ వచ్చింది. అది ఏంటంటే వాళ్ళు నా రెజ్యూమేలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. వాళ్ళు నా రెజ్యూమేని "మార్చేశారు". దాని ప్రకారం రాత్రికి రాత్రే నేను ఎప్పుడూ వినని కంపెనీల్లో రెండు నుండి మూడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం వచ్చేసింది! ఇక్కడ నచ్చింది ఎంచుకొనే ఒక పరిస్థితి–నేను వెలుగు బిడ్డగావుండి భిన్నంగా ఉండవచ్చు లేదా చీకటి బిడ్డనై అబద్ధమాడవచ్చు. వాళ్ళు సిద్ధం చేసిన రెజ్యూమే వాడడం నాకు ఇష్టంలేదని చెప్పి వాళ్ళతో మాట్లాడడం మానేశాను. నా రెజ్యూమే ఒకే ఒక్క పేజీ రెజ్యూమే. అది అలానే ఉంది! పరిశ్రమలో వున్న వున్నతమైన ప్రమాణాలను నేను ఎక్కడైతే నేను నేర్చుకోగలనో అటువంటి మంచి కంపెనీలోనే దేవుడే నాకు వుద్యోగం ఇస్తాడనే నమ్మకంతో అదే రెజ్యూమేని నేరుగా పంపాను. ఆయన అలానే ఇచ్చాడు! నా రెజ్యూమే విషయంలో నేను అబద్ధం కాని మోసం

కాని చేయవలసిన అవసరం లేకుండా పోయింది.

మా సంస్థ కోసం కొంతమందికి మౌఖిక పరీక్ష చేస్తుండగా, మా టెక్నికల్ పరీక్షలో బాగా చేసిన ఒక యువకుడు మౌఖిక పరీక్ష చివరి రౌండులో నాతో మాట్లాడడానికి వచ్చాడు. నేను ఎవరివద్ద నువ్వు పనిచేశావని అడిగినప్పుడు, ఏదో ఒక కంపెనీ పేరు చెప్పి నాకు వాళ్ళ వెబ్ సైట్ అడ్రస్ ఇచ్చాడు. కాని నేను అతను ఇచ్చిన URLని వెతికితే, అది ఒక సర్చ్ ఇంజన్ కంపెనీగా కనబడింది, కాని అతను చెప్పినట్టు సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేసే కంపెనీ అయితే కాదు. నేను అతన్ని మళ్ళీ అడిగితే, ఆ కంపెనీ వాళ్ళు తమ వెబ్ సైట్ మార్చారేమో అన్నాడు. అప్పుడు నేను వాళ్ళ ఫోన్ నెంబర్ అడిగితే అతను, నేను సిమ్ కార్డ్ మార్చాను కాబట్టి వాళ్ళ నంబర్ లేదు అన్నాడు. నేను వాళ్ళ లాండ్ లైన్ నెంబర్ అడిగాను. అతను అదికూడా తెలీదు అన్నాడు. నేను అతన్ని చాలా కంపెనీల వుద్యోగులు కొన్ని రోజులు పనిచేస్తేనే వాళ్ళ ఆఫీసు ఫోన్ నెంబర్లు తెలుసుకుంటారు, నువ్వు ఆ కంపెనీలో ఒక సంవత్సరంపాటు పనిచేసి వాళ్ళ లాండ్ లైన్ నెంబర్ గుర్తుపెట్టుకోకపోవడం ఎలా సాధ్యం అని అడిగాను. ఆ యువకుడు చిట్టచివరికి తన రెజ్యూమేలో పని చేసిన అనుభవం గురించి అబద్ధం చెప్పినట్టు ఒప్పుకున్నాడు.

అటువంటి సంఘటనే వేరే పట్టణంలో నేను ఒక క్రైస్తవ సమావేశంలో మూడు రోజులు ప్రసంగించినప్పుడు జరిగింది. సెషన్ల మధ్యలో, బెంగుళూరుకి వచ్చి సాఫ్ట్ వేర్ అభివృద్ధి విభాగంలో వుద్యోగం కోసం చూస్తున్న ఒక యువకునితో పరిచయం అయ్యింది. నేను అతని పేరు, అర్హతలు, నేపధ్యం అడిగాను. అతడు, “నేను మూడు నెలల కోర్సు చేశాను. అయితే ఐదు సంవత్సరాల అనుభవం ఉంది” అన్నాడు. నాకు అతను చెప్పిన దానిని అర్ధం చేసుకోవడం కోసం, మేము బెంగుళూరుకి తిరిగి వచ్చినప్పుడు నన్ను కలవమని చెప్పాను. తర్వాత అతడు నాతో తాను ఒక పాస్టర్ తో కలిసి పూర్తికాల పరిచర్యలో రెండు సంవత్సరాలు పని చేసినట్టు చెప్పాడు. ఆ తర్వాత, అతనికి వుద్యోగం చేయాలని అనిపించింది, కాబట్టి మూడు నెలల ప్రొఫెషనల్ కోర్సులో చేరాడు. ఆ కోర్సు అయిన తర్వాత, అతను తన రెజ్యూమే రాసి, నిజానికి లేకపోయినా అతనికి ఐదు సంవత్సరాల అనుభవం వున్నట్టుగా దానిలో పేర్కొన్నాడు. అతను నేను పాస్టర్ని కాబట్టి నాకు నిజమే చెపుతున్నానని అన్నాడు. ఎలా స్పందించాలో నాకు అర్ధం కాలేదు కాని కనీసం నాతో నిజం చెప్పినందుకు సంతోషించాను. అయితే, సంఘంలో రెండేళ్లపాటు దేవుని పూర్తికాలం సేవించినవాడు కేవలం ఉద్యోగంకోసం అబద్ధం చెప్పడం నన్ను బాధించింది.

మనం వెలుగు పిల్లలవలె నడవాలని బైబిలు చెబుతుంది. దాని అర్థం ఏంటంటే వృత్తి నిపుణులుగా మనం నిజాయితీలో రాజీపడకూడదు. ఒక క్రైస్తవ వృత్తి నిపుణుడిగా లేక వుద్యోగస్తునిగా ఆఫీసు సౌకర్యాలను దుర్వినియోగం చేయకూడదు. బైబిలు కూడా అదే చెప్తుంది.

**తీతుకు 2:9,10**
**9-10 దాసులైన వారు అన్ని విషయముల యందు మన రక్షకుడగు దేవుని ఉపదేశమును అలంకరించు నట్లు తమ యజమానులకు ఎదురుమాట చెప్పక, ఏదియు అపహరింపక, సంపూర్ణమైన మంచి నమ్మకమును కనపరచుచు, అన్ని కార్యములయందు వారిని సంతోషపెట్టుచు, వారికి లోబడి యుండ వలెనని వారిని హెచ్చరించుము.**

దాసులైనవాళ్లు, అంటే ఉద్యోగ ఒప్పందం చేసినవాళ్లని వాళ్ళ యజమానులకు, వాళ్ళకి ఉపాధినిచ్చినవాళ్ళకి లోబడి వుండమని ప్రోత్సహించాలి. వుద్యోగస్తులతో వాళ్ళ యజమానులు కఠినంగా ఉండక అన్ని విషయాల్లో సంతోషపెట్టేలా వుండాలి. ఇది బైబిలు ఆధారిత యాజమాన్య సూత్రం. ఉద్యోగస్తులు దొంగతనం చేయక పోవడమే కాదు, అన్నిటిలోనూ దేవుడు రక్షకుడనే అలంకరణ కలిగి మంచి విధేయత చూపించాలి. కాబట్టి ఒక క్రైస్తవ వుద్యోగిగా, ఒకవేళ మీ ఆఫీసులో వున్నవాళ్ళంతా తప్పుచేసినా, వారితో నువ్వు కలవొద్దు. నువ్వు భిన్నంగా వుండాలి. చెల్లించిన జీతంతోపాటు, ఉద్యోగులు ఆఫీసు నుండి వాళ్ళు కోరుకున్న దేనినైనా పొందుకోవడం మీ కంపెనీ యొక్క రహస్య సంస్కృతిలో భాగం కావొచ్చు. కాని నువ్వు వెలుగు బిడ్డవైనందు చేత, వెలుగులో నడవడానికి చీకటిలోనుండి పిలవబడ్డావు కాబట్టి, నీకు చెల్లించింది, దేనికోసమైతే కష్టపడి పనిచేశావో అంతవరకే తీసుకోవాలి.

దుష్టులైన, చెడిపోయిన ఈ తరంలో, నువ్వు దేవుని బిడ్డవని లోకానికి ఎలా చూపిస్తావు? నిజాయితీగల మనుషులుగా సణుగుకోకుండా ఫిర్యాదులు చేయకుండా జీవించాలని బైబిలు బోధిస్తుంది. తద్వారా చెడిపోయిన దుష్టులైన ఈ తరానికి దేవుని పిల్లలుగా మనల్ని మనం కనుపరచుకోవచ్చు.

**ఫిలిప్పీయులకు 2:14,15**
**14-15 మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయములును మాని, సమస్త కార్యములును చేయుడి.**

తోటి పనివాళ్లు సణుగుతూ ఫిర్యాదు చేస్తుంటే, మనం వాళ్ళతో కలిస్తే, అప్పుడు వాళ్ళకి మనకి మధ్య తేడా ఏంటి? మనం ప్రతిదీ సణుగుకోకుండా ఫిర్యాదు చేయకుండా చేసి మనం వెలుగు పిల్లలమని చూపించాలి. ఆమెన్!

వ్యాపారాలు నడిపే మనలాటి వాళ్ళం మన ఉద్యోగస్తులకు జీతాలు విషయంలో నిర్ణయాలు చేసేటప్పుడు, దోచుకోకూడదని, వేతనాలు బిగబట్టవద్దని బైబిలు చెప్తుంది.

**లేవీయకాండము 19:13**
**నీ పొరుగువాని హింసింప కూడదు, వాని దోచుకొనకూడదు, కూలివాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉంచుకొన కూడదు,**

నీవద్ద ఎవరైనా పనిచేస్తుంటే, సమయానికి వాళ్ళకు చెల్లింపులు అయ్యేట్టు చూడు. జీతాలు కొన్ని సార్లు బిగపట్టడం "భారతీయ కంపెనీ సంస్కృతి" అని మీరు అనొచ్చు. కాని వినండి, మనం ఆ సంస్కృతికి కాదు, దేవుని రాజ్యపు సంస్కృతికి చెందినవాళ్లం! మనం పనిలో పెట్టుకున్న వ్యక్తి జీతాన్ని ఎంతమాత్రం బిగపట్ట కూడదని దేవుడు చెప్తున్నాడు. నీ ఉద్యోగస్థుడు తన పనిని చేస్తే అతనికి చెల్లించు.

**యిర్మీయా 22:13**
**నీతి తప్పి తన నగరును స్థాపించువానికి శ్రమ; న్యాయము తప్పి తన మేడగదులను కట్టించుకొనుచు, జీతమియ్యక తన పొరుగువానిచేత ఊరకయే కొలువు చేయించుకొనువానికి శ్రమ.**

అతను చేసినదానికి ఎంతో కొంత ఇవ్వకుండా నీ పొరుగువాని సేవల్ని వాడుకోవద్దు. గృహిణులైన వాళ్ళు మీ వద్ద పనిచేసే వాళ్ళు ఉంటే, సమయానికి వాళ్ళకి చెల్లించండి. భిన్నంగా ఉండండి.

నేను ఎవరినైనా ఇంటర్వ్యూ చేసినప్పుడు, వాళ్ళు ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాన్ని ఎందుకు వదిలేస్తున్నట్టు వాళ్ళని అడుగుతాను. వాళ్ళలో కొంతమంది ఆరు నెలలుగా తమకు జీతం చెల్లించలేదని చెప్పారు! వాటిలో 700 మంది పనిచేస్తున్న పెద్ద కంపెనీలు వున్నాయి. దేవుడు అటువంటి పని సంస్కృతిని ఆమోదించడు.

ఒక కాంట్రాక్టరు, ఒక పెద్ద సాఫ్ట్ వేర్ కంపెనీకి ఒక పెద్ద పైకప్పుని ఏర్పాటుచేయడానికి లక్షల రూపాయలు వెచ్చించాడు. అయితే రెండు సంవత్సరాల

వరకు చెల్లింపులు రాలేదు. వెలుగు పిల్లలుగా, అలానే ఉద్యోగస్తులుగా, మనం అన్ని విషయాల్లో, మన మాటలో, ప్రవర్తనలో కూడా, యదార్ధతను నిజాయితీని నేర్చుకోవాలి.

**ఎఫెసీయులకు 6:9**
**యజమానులారా, మీకును వారికిని యజమానుడైన వాడు పరలోకమందున్నాడనియు, ఆయనకు పక్షపాతము లేదనియు ఎరిగినవారై, వారిని బెదరించుట మాని, ఆ ప్రకారమే వారి యెడల ప్రవర్తించుడి.**

నేను ఒక వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు, నన్ను ఆహ్వానించిన వ్యక్తి కాఫీ తాగమని అడిగాడు, నేను సరే అన్నాను. మాతో వున్న మరొకరు తను అప్పుడే బ్రేక్ ఫాస్ట్ చేశానని చెప్పి, వద్దు అన్నాడు. ఆహ్వానించిన వ్యక్తిని అల్పాహారానికి నాతో కలవమని నేను అడిగినప్పుడు, తను వుపవాసం వున్నట్టు చెప్పాడు. వెంటనే, బ్రేక్ ఫాస్ట్ చేశానని చెప్పినాయన, ఆహ్వానించిన వ్యక్తియొక్క మెప్పుకోసం, "నేను కూడా ఉపవాసం ఉన్నాను" అని చెప్పాడు. మన క్రైస్తవులమధ్య "నిజాయితి" ఏమయ్యింది అని నాకు విస్మయం కలిగింది. లోకానికంటే మనం భిన్నంగా వుండొద్దా? మనం వెలుగు ప్రజలుగా వుండొద్దా? లోకానికి కట్టుబడ్డవారిగా కాక మార్పుచెంది, దేవుని మార్గాలు ఆలోచనలకు అనుగుణంగా ఉండొద్దా?

## *మనం అణుకువకు స్వచ్ఛతకు బద్ధులం*

**1 పేతురు 2:11b**
**ప్రియులారా, మీరు పరదేశులను యాత్రికులునై యున్నారు గనుక ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి...**

శరీరాశలకు దూరంగా ఉండండి. చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన వెలుగులోకి పిలిచినవాని గుణాతిశయములను ప్రచురం చేసే వారిగా, శరీరాశలకు దూరంగా ఉండాలి. మనం అణుకువకు స్వచ్ఛతకు బద్ధులమై వుండాలి.

## *యవ్వన స్త్రీలు*

రెబెక సెయింట్. జేమ్స్ అనే ప్రసిద్ధిచెందిన క్రైస్తవ రాక్ కళాకారిణి దైవికమైన యవ్వనస్త్రీకి మంచి ఉదాహరణ. ఆమె యవ్వనస్థులు వినే క్రైస్తవ పాటలు చాలా పాడుతుంది. ఫ్యామిలీ లైఫ్.కామ్ కోసం యామి గుడ్ మన్ తో చేసిన ఒక ఇంటర్వ్యూలో, ఆమె "అణుకువకు అంకితం" అనే అంశం మీద మాట్లాడింది.

ఆ ప్రసారం యొక్క సారాంశం కింద పేర్కొనబడింది:

*రెబెక ఇలా అంది, "నేను నా ఆకర్షించే గుణాన్ని ఆయా విషయాల మీద పెడతానని నేను అనుకుంటాను. ఇది మీకు తెలుసా? ఎందుకంటే నేను వేసుకునేవి ఓ రకమైన వ్యక్తిని ఆకర్షిస్తాయని నాకు తెలుసు. చివరికి నేను భర్తగా కావాలని కోరుకునేవాడు పవిత్రతకు బద్ధుడై ఉండాలని నేను కోరుకుంటాను. అతను కామాన్ని కోరడు. నేను వేసుకునేవి లోబరచుకొనేలా ధరించుకొంటే, వాటికి ఒకే చెప్పేవాడిని ఆకర్షిస్తున్నా నన్న మాట, అంటే నేను దరిదాపుగా అపవిత్రురాలినే కానీ అతను దానికి ఒకే అని చెప్తున్న ట్టే; కాని నేను సాధారణమైన బట్టలు వేసుకుంటే దానిని గౌరవించి అభినందించేవాడినే అవి ఆకర్షిస్తాయి. నాకు వింతగా ఉండే, అందరికీ ఆమోద యోగ్యమైన, ఆధునికమైన వస్త్రాలు వేసుకోవడం ఇష్టం, అలానే సాదాగా ఉండే, శరీరాన్ని మరీ ఎక్కువగా చూపించకుండా అంత బిగుతుగా లేని వాటిని వెతుకుతాను. అటువంటి వాటిని కనుక్కోవడం చాలా చాలా కష్టం. కాని అది చేయదగిన విలువైన పోరాటం, ఎందుకంటే నేను సాదాగా ఉండడంచేత వేరే ఆడపిల్లలు తప్పు చేయడానికి నడిపించకుండా ఉంచడమే కాక క్రీస్తులో నా సోదరులు పడిపోకుండా, కామాతురతలో పడకుండా ఉంచుతుంది.*

*మీకు తెలుసా, చాలాసార్లు మా డాడీ, నేను వేసుకునేవి ఏమాత్రం కొంచెం అతిగా వున్న ట్టు అనుకుంటే, ఆయన, "ఓ, అవి మగ పిల్లోడిని తెచ్చు కునే బట్టలు" అంటారు. కాబట్టి ఆయన అలా నన్ను ఆటపట్టిస్తారు; కాని నిజానికి అలాటి వాటితో ఆయనకి సమస్యే, అందుకనే నాతో అలా అంటారు. మీకు తెలుసా, డాడీకి, చిన్న పిల్ల, చిన్ని కూతురు అనే భావన ఉన్న ట్టు నాకు అనిపిస్తుంది; అందుకే నేను వేసుకునే వాటి విషయంలో కొంచం ఎక్కువగా తప్పుపడుతూ వుంటారు. మమ్మీ ఆయన్ని సరిచేస్తూ ఉంటుంది. కాబట్టి, నా యవ్వనప్రాయంలో వాళ్ళిద్దరిద్వారా నిలకడైన మంచి అభిప్రాయాలని పొందుకున్నా ను. ఒక మా డాడినే అయివుంటే, మరీ సాంప్రదాయకంగా అయిపోయేది. వాళ్ళు ఎప్పుడూ, ముఖ్యంగా మమ్మీ తన వస్త్రధారణతో, శరీరం మరీ కనబడకుండా వుండేలా, మరీ పొట్టివి కాని షార్ట్ లు స్కర్ట్ లు, మరీ ఎక్కువ బిగుతుగా వుండకుండా వుండేవి వేసుకునేలా ప్రోత్సహించేవారని నేను అనుకుంటాను. నేను కూడా అలాగే ఉండడానికి ఇష్టపడతాను. నా తలిదండ్రులుకి ఇష్టం లేనివి, దేవునికి అయిష్టమైనవి లేదా వేరేవాళ్లని బాధించేవి చెయ్యడం నాకు ఇష్టంలేదు. నేను క్రైస్తవురాలిని కాబట్టి, దేవుని యెదుట నేను సరైనదానిని చెయ్యడం నా బాధ్యతగా నేను భావిస్తున్నా ను.*

*ఆసక్తికరమైన విషయం ఏంటంటే, నేను సంగీతంలో ప్రవేశించిన మొదట్లో, కోటులు లోపల వేసుకునేవాళ్లు; అది మంచిదే, ఎందుకంటే, కోటుతో నిజంగా సాదాగా ఉండొచ్చు. కోటులుకి ఇప్పుడు అంతగా ఆదరణలేదు. విచిత్రమైన టాపు లు, చాలాసార్లు శరీరం కనపడేలా ఉండే టాప్ లు టివిల్లో మీరు చూస్తున్నా రు. సాదాగా ఉండడంతోపాటు విచిత్రంగా ఆమోదయోగ్యంగా వుండే వాటిని కనుక్కోవడం కష్టమని మీకు తెలుసు.*

*నేను స్టేజిమీద వున్న ప్పుడు గానీ లేనప్పుడు గానీ, నేను ధరించేవాటి విషయంలో నాకు కొన్ని మార్గదర్శకాలు వున్నా యి. నాకు బాగా తెలిసిన ఒక విషయం ఏంటంటే, స్టేజి మీద ఉండి అటు ఇటు తిరుగుతున్న ప్పుడు నేను ప్యాంటులు వేసుకోడానికి ఇష్టపడతాను. నేను మరి ముఖ్యంగా రాక్ మ్యూజిక్ పాటలు పాడతాను కాబట్టి, స్కర్టులో వుండడం చాలా కష్టం. ప్రతి ఒక్క వంపు కనపడేలా, మరీ బిగుతైన వాటిని వేసుకోకుండా నేను చూసుకుంటాను. ఇప్పుడు నేను వేసుకున్న టాప్ లాగా, దీనినే ఉన్న ది వున్న ట్టు వేసుకుంటే అది చాలా బిగుతుగా వుంటుంది. కానీ దాని లోపల రెండు షర్ట్ లు వేసుకుంటాను. అలా చెయ్యడం వలన ఆకారానికి అంటుకుపోయినట్టు ఉండదు. అది ఒక వేళాకోళం చేసేవాడిని నిజంగా చెడు మార్గంలోకి నడిపిస్తుంది. మా చర్చి లో యూత్ గ్రూపులో ఆడపిల్లలకు ప్రసంగం చేసిన ఒక ఆమె, "ఈ యూత్ గ్రూప్ కి వస్తున్న మగపిల్లలు ఫిర్యాదు చేస్తున్నా రు ఎందుకంటే వాళ్ళకి ఎక్కడ చూడాలో తెలియడంలేదు." వాళ్ళు దేవుని ఆరాధించడానికి ఆయనకి దగ్గర అవడానికి వస్తున్నా రని మీకు తెలుసు; వాళ్ళు చాలీ చాలని, చాలా బిగుతుగా వుండే బట్టలు వేసుకున్న ఆడపిల్లల్ని చూస్తున్నా రు, దాంతో వారికి ఎక్కడ చూడాలో అర్థం కావడం లేదు. అవి అంతగా దృష్టిని మరల్చేలా వున్నా యి. అణుకువ అనేది చాలా ముఖ్యం. చాలా మంది ఆడపిల్లలకి, మీరు వేసుకునే డ్రస్ కి ఎంత శక్తి ఉందో, ప్రభువులో తోటి సోదరుని మీద, మగ పిల్లలమీద దాని ప్రభావం ఎంత ఉంటుందో అర్థం చేసుకోరని నేను అనుకుంటాను."*

ఈ సారాంశంలోని ఒక ముఖ్యమైన మాటని చూద్దాం. రెబెక తాను ధరించే ఒకరకమైనవి "ఒక రకమైన" మగవాళ్ళని ఆకర్షిస్తాయని చెప్పింది. యవ్వన స్త్రీలు, మీరు లోపరచుకొనేలా బట్టలు వేసుకుంటే, అటువంటి మగవాళ్ళనే మీరు ఆకర్షిస్తారు. అటువంటి వాళ్ళు మీ భర్తలుగా ఉండడం మీకు ఇష్టమా? మీలో కొంతమంది ఇంకా నిర్ణయించుకొని ఉండకపోవచ్చు. రిబెక చెప్పేది ఒక దృక్పదాన్ని తెలిపేలా ఉంది. ఎవరైనా మంచి బట్టలు వేసుకొని పద్ధతిగా కనబడాలంటే, రెబెక

సెయింట్. జేమ్స్ లాగా ఉండాలి. ఆమె స్టేజి మీద వుండి వేల మంది ముందు పాడుతుంది, చాలా ఆల్బమ్ లు, ఇంకా చాలా విడుదల చేస్తుంటుంది. ఆమె మంచిగా బట్టలు వేసుకొని, మంచిగా కనబడి జన సమూహాలని ఆకర్షించడానికి ఇష్టపడుతుందని నేను అనుకుంటాను. దాని బదులు, ఆమె ఏమంటుందంటే, *"నేను వేసుకునే బట్టలు సాదాగా ఉండడం చాలా ముఖ్యం, ఎందుకంటే నేను వేరే ఆడపిల్లల్ని తప్పుదోవలోకి నడిపించడం నాకు ఇష్టం లేదు. క్రీస్తులో నా సోదరులు పడిపోవడం కామాతురతకు లోనవ్వడం నాకు ఇష్టంలేదు."* ఇక్కడ యవ్వనస్థురాలై పేరుపొందిన ఒక అమ్మాయి అణుకువకు కట్టుబడి క్రైస్తవురాలిగా నిలబడడం చాలా స్పష్టంగా ఉంది.

యవ్వన స్త్రీలారా, మీరు స్వచ్ఛతకు అణుకువకు కట్టుబడి ఉండి, ఇతర స్త్రీలకు భిన్నంగా ఉండాలి. అది మిమ్మల్ని "మురికి బాతుపిల్లలుగా" అనుకునేలా చెయ్యొచ్చు, కాని దేవుడు అంతరాత్మ యొక్క అందాన్ని చూస్తాడని బైబిలు చెప్తుంది.

**1 పేతురు 3:3,4**
**3 జడలు అల్లుకొనుటయు, బంగారు నగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించు కొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకారముగా ఉండక,**
**4 సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారము గల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను, అది దేవుని దృష్టికి మిగుల విలువ గలది.**

మీరు అందంగా కనబడాలనుకుంటున్నది దేవుని కళ్ళకా లేక మనుషుల కళ్ళకా?

మీరే నిర్ణయించుకోండి!

**1 తిమోతికి 2:8-10**
**8 కావున ప్రతి స్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను.**
**9 మరియు స్త్రీలును అణకువయు స్వస్థబుద్ధియు గలవారై యుండి, తగుమాత్రపు వస్త్రముల చేతనే గాని జడలతో నైనను బంగారముతో నైనను ముత్యములతో నైనను మిగుల వెలగల వస్త్రములతోను అలంకరించు కొనక,**
**10 దైవభక్తి గలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా సత్క్రియల చేత తమ్మును తాము అలంకరించుకొన వలెను.**

పౌలు ఒక ప్రార్థన సమావేశంలో పురుషులు పవిత్రమైన చేతులెత్తి

ప్రార్థిస్తూ పరలోకంవైపు చూస్తుండడాన్ని వివరిస్తూ, ఆకస్మాత్తుగా అంశాన్ని మార్చి, "అలానే స్త్రీలు తగుమాత్రపు వస్త్రాలచేత అలంకరించుకోవాలని" చెప్పాడు. పౌలు ఎందుకని స్త్రీల వస్త్రధారణ గురించి మాట్లాడాడు? మనకి ఈ రోజుల్లో ఉన్నట్టే, అప్పుడు కూడా అదే సమస్య ఉందేమోనని నా అనుమానం. పురుషులేమో పవిత్రమైన చేతులెత్తి దేవునివైపు చూస్తున్నారు, కాని ఏదో వాళ్ళ దృష్టిని మరల్చి వాళ్ళని కిందకి లాగింది. అందుకే పౌలు అక్కడ ప్రార్థిస్తున్న స్త్రీలని సాధారణమైన, మర్యాదగా ఉండే తగుమాత్రపు వస్త్రాలనే ధరించాలని అల్లినజడలతో, బంగారం, ముత్యాలు, ఖరీదైన వస్త్రాలతో కాక, మర్యాదతోను సౌమ్యతతోనూ, మంచి పనులతో దైవికమైన ప్రవర్తనను ప్రకటించే స్త్రీలకు తగినట్టుగా అలంకరించుకోవాలని బోధించాడు. యవ్వనస్థులైన స్త్రీలు భక్తి ఉట్టిపడేలా మీకు కొంత స్వయం-నిగ్రహం వుందని కనపడేలా విచక్షణతో బట్టలు వేసుకోవాలి. పౌలు క్రైస్తవులైన మహిళలు దైవభక్తిని ప్రకటించి ఆచరించే వారికి తగినట్టుగా బట్టలు వేసుకోవాలనే ప్రమాణాన్ని పెట్టాడు. ఆమెన్! కాబట్టి మీరు బట్టలు ఎలా ఎంచుకుంటారు? వీటి మీద ఆలోచన పెట్టండి.

- అది దైవభక్తిని ప్రకటిస్తుందా?
- అది దేవుని పోలికను ప్రకటిస్తుందా?
- అది భక్తిని ప్రకటిస్తుందా?
- అది దేవుని పట్ల భక్తిని ప్రకటిస్తుందా?

ఇదే మీ దుస్తుల ఎంపికను నిర్ణయించాలి.

## తలిదండ్రులు

రెబెక జీవితం మీద ఆమె తలిదండ్రుల ప్రభావం గమనించండి. ఆమె ఒక పేరున్న తార. అయినాగానీ, ఆమె నడక మీద, ఆమె జీవించే విధానం మీద వాళ్ళ ప్రభావం ఉంది. తలిదండ్రులారా! యవ్వనప్రాయంలో, ఇరవైల్లో వున్న మీ పిల్లలతో మీరు మాట్లాడాలి. అలా కాకుండా 'వాళ్ళని చర్చికి పంపుదాం, పాస్టర్ గారు ప్రసంగవేదిక నుండి ఈ విషయాల గురించి మాట్లాడతారులే' అని మీ బాధ్యత విషయంలో వెనుకబడి వుండొద్దు.

## వృద్ధ స్త్రీలు

**తీతుకు 2:3-5**

**3-5 దేవునివాక్యము దూషింపబడకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు**

**లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధి గలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము.**

పౌలు వృద్ధ స్త్రీలతో యవ్వన స్త్రీలకు స్వస్థబుద్ధి, పవిత్రత కలిగి వుండాలని బోధించమని చెప్పాడు. "స్వస్థబుద్ధి, పవిత్రత కలిగి వుండడం" అంటే వివేకంతో, పతివ్రతయై, నిర్మలమైన, నిష్కపటమైన, నిష్కళంకురాలు అని అర్థం. ఇది దేవుని నిర్ణీత ప్రమాణం.

యవ్వనస్థులైన స్త్రీలు, వాళ్ళ స్నేహితులతో సహా, ప్రతి ఒక్కరూ శరీరం బాగా కనబడేలా బట్టలు వేసుకుంటుంటే, వాళ్ళు మాత్రమే మితంగా ఎందుకు తయారవ్వాలి అని వాదించవచ్చు. వాళ్ళు, అలా బట్టలు వేసుకుంటే మగవాళ్ళకి సమస్యగా వుంటే, అది వాళ్ళ సమస్య మాత్రమే అని, అనుకోవచ్చు. బాగానే వుంది కానీ, వాస్తవానికి అది కాదు సమస్య! వాళ్ళు అటువంటి బట్టలు వేసుకుంటే అచ్చం అటువంటి మగపిల్లల్నే వాళ్ళు ఆకర్షిస్తారని యవ్వన స్త్రీలకి నేర్పవలసిన అవసరం వుంది. కాబట్టి, అది వాళ్లకి కూడా సమస్య అవ్వొచ్చు. స్త్రీలు ఆకర్షించే విధంగా వుండేలా బట్టలు వేసుకోకూడదు. వాళ్ళు మితంగా మర్యాదగా ఉండి దైవభక్తిని ఆచరించే వారిలా బట్టలు వేసుకోవాలి, ఎందుకంటే వాళ్ళు వెలుగు బిడ్డలు. దేవుని వాక్యం మనం అడ్డుబండలుగా ఉండకూడదని చెప్తుంది కాబట్టి పెద్దవాళ్ళైన స్త్రీలు యవ్వన స్త్రీలకు అలా అవ్వకూడదని నేర్పించాలి.

## యవన పురుషులు

**1 థెస్సలొనికయులకు 4:3-5**

**3 మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము.**

**4-5 మీలో ప్రతివాడును దేవుని ఎరుగని అన్యజనుల వలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధత యందును, ఘనత యందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము.**

దేవుడు మనల్ని అపవిత్రతకు కాదు గాని పరిశుద్ధతకు పిలిచాడు. "మీరు పరిశుద్ధులగుటయే దేవుని చిత్తము"–మీరు దేవునికోసం ప్రత్యేకించబడ్డారు. నేత్రాశ, యవ్వన పురుషులు ఎదుర్కొంటున్న పెద్దసవాళ్లలో ఒకటి.

**1 థెస్సలొనికయులకు 5:22**

**ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి.**

కనపడే ప్రతివిధమైన చెడుకి దూరంగా ఉండండి. ఉదాహరణకి, బెంగుళూరు వీధుల్లో డ్రైవింగ్ చేయడం చాలా కష్టమని నేను ఒప్పుకుంటాను. నువ్వు డ్రైవింగ్ చేస్తుండగా నీకు అధ్యాత్మిక వాతావరణాన్ని అందించడానికి నీ కారులో స్తుతి ఆరాధన పాటలు వస్తుండవచ్చు. కాని రోడ్డుపై డ్రైవ్ చేస్తూ వెళ్తునప్పుడు చాలిచాలని బట్టలు వేసుకున్న అమ్మాయి ఒక పెద్ద ప్రకటనబోర్డుతో ఒక చిన్న కారు ప్రక్కన నిలబడి ఉండడం చూస్తావు. వాళ్ళు అమ్మేది కారునా లేదా అమ్మాయినా అని నువ్వు ఆశ్చర్యపడతావు! అయినాగానీ, ముందున్న బస్‌ని గుద్దుకుంటానేమో అనే భయంతో నువ్వు కళ్ళు మూసుకునే ధైర్యం చెయ్యవు!

మనం పొద్దున్నే ముఖ్యమైన వార్తలు చదువుదామని మన న్యూస్ పేపర్లు తెరిస్తే కూడా, మనం మొదట చూసేది ముఖ్యాంశాలు కాదుగాని ప్రతి పేజీలో చాలిచాలని బట్టలువేసుకున్న అమ్మాయిలని చూస్తాం. కాబట్టి వేరే న్యూస్ పేపరుకి చందాదారులం అవుదామని నిర్ణయించుకుంటే, మనం కనుగొనేది ఏంటంటే ప్రతి పేపరు వేరే పేపరుతో పోటీపడడం! కాబట్టి మనం న్యూస్ పేపరుకి చందా కట్టడం ఆపివేసి దానిబదులుగా ఇంటర్ నెట్ లో వార్తలు చదువుదామనుకోవచ్చు. మనం అమాయకంగా ఓ లింకు మీద నొక్కుతాం, కాని ఫలితం అదే, ఎందుకంటే అసభ్యత అంతటా ఉంది. కాబట్టి, మనం ఏం చెయ్యాలి?

మనం సండే స్కూల్ లో పాడిన చిన్న పాటను గుర్తుచేసుకుందాం...

*చిన్న కళ్లలారా మీరు ఏం చూస్తున్నారో జాగ్రత్త,*
*చిన్న కళ్లలారా మీరు ఏం చూస్తున్నారో జాగ్రత్త*
*ఎందుకంటే పైన్న తండ్రి,*
*ప్రేమతో కిందికి చూస్తున్నాడు*
*అందుకని చిన్న కళ్లలారా మీరు ఏం చూస్తున్నారో జాగ్రత.*

సండే స్కూలులో నేర్పినవి చాలాసార్లు చాలా గంభీరంగావుంటాయి. ఆ పాఠాలు ఒక విధంగా ప్రవచనాల్లాగా వుంటాయి, ఎందుకంటే అవి రాబోయే 50 సంవత్సరాల తర్వాత కూడా మనం ఎదుర్కోబోయే వాటిని సూచిస్తాయి.

మనం వెలుగు పిల్లలమని మనకి మనం తరచూ చెప్పుకుంటూ ఉండాలి. మనం మొదటి చూపుని ఆపలేం, కాని రెండవ చూపుని తప్పకుండా

తప్పించుకోవచ్చు. ప్రకటన బోర్డు అక్కడ వున్నట్టు మనకి తెలీదు కాబట్టి మనం చూసి వుండవచ్చు, కాని ప్రకటన బోర్డుని దాటిపోయి, రెండవసారి చూడడానికి వస్తే, అప్పడు మనకి అదొక సమస్య. మనం మనం జీవితంలో పవిత్రతకు, నిగ్రహానికి కట్టుబడి వుండాలి. ఎందుకంటే మనం వెలుగు బిడ్డలం; కాబట్టి రెండవసారి చూడడానికి నిరాకరిస్తాం. అమెన్!

- **తల్లిదండ్రులు,** యౌవన ప్రాయంలో ఉన్న మీ పిల్లలతో మాట్లాడండి. వారిని సంఘానికి పంపుతున్నాము కదా, వారితో పాస్టర్ గారు ప్రసంగ వేదిక పైనుండి మాట్లాడతారు అని ఆశిస్తున్నాం అని చెప్పి తప్పించుకోవద్దు.
- **వృద్ధులైన స్త్రీలు,** స్వస్థబుద్ధి కలిగి, నీతిమంతులుగా, పరిశుభ్రంగా, నిర్దోషులుగా, పవిత్రులుగా ఉండాలని యౌవన స్త్రీలను హెచ్చరించండి.
- **యౌవన పురుషులు,** దేవుడు మనలను దుర్నీతికి కాక పరిశుద్ధులుగా ఉండడానికి పిలిచాడు. *"మీరు పవిత్రులగుటయే దేవుని చిత్తము"*... మీరు ప్రత్యేకింపబడిన వారుగా ఉండాలి.

## డేటింగ్ ప్రమాణాలు

### *యవనస్థులు*

మీరు డేటింగ్ చేసేటప్పుడు, శరీరకంగా కలవకుండా చూసుకోండి; మీరు చేసేవి ఇతరులకు తెలియకూడనివి చేయగల చోట్లకి వెళ్లవద్దు. ఒంటరిగా ఉండడం, మీరిద్దరే ఉండడం, అందునా మూసివున్న తలుపుల లోపల ఉండడం నివారించండి. మిగిలిన వాళ్ళందరూ శారీరకంగా కలుస్తున్నారని మీకు తెలుసు, కాని మీరు భిన్నమైన వ్యక్తులని గుర్తుపెట్టుకోవాలి. మీరు మీ జీవితంలో పవిత్రతకు కట్టుబడి వున్నారు.

### *తలిదండ్రులు*

తలిదండ్రులు మేల్కొనాలి. మీరు మీ యవనస్థులతో మాట్లాడాలి. మీరు మీ పాస్టర్ నుండి మీ అబ్బాయికో అమ్మాయికో సలహా ఇవ్వమని కోరవచ్చు, కాని మిమ్మల్ని దేవుడు ఏవిషయంలో బాధ్యుల్ని చేశాడో దాన్ని పాస్టరుగారో లేక సంఘమో చేయాలని ఎదురుచూడవద్దు. మీ పిల్లలు మీ ఇంటిలో వుండి మీరు పెట్టేది తిన్నంతవరకు మీరే అధికారులు. సంఘం వాళ్ళకి దేవుని వాక్యాన్ని బోధిస్తుంది, వాళ్ళు పరిశుద్ధాత్మతో నింపబడేలా, క్రీస్తులో పరిణతి చెందేలా ప్రయత్నిస్తుంది. కాని తలిదండ్రులుగా మీదే వాళ్ళ బాధ్యత.

ఉదాహరణకి, మీ అబ్బాయి తన కాలేజీ నుంచి ఇక అమ్మాయిని ఇంటికి తెచ్చి, లివింగ్ రూములో ఉండడానికి బదులు, వాళ్ళు మీ అబ్బాయి రూములోకి వెళ్లడానికి నిర్ణయించుకుని తలుపు మూసుకున్నారు. మీరు ఆ అమ్మాయి కోసం ఓ కప్పు టీ హడావుడిలో ఉండవచ్చు; కాని వాళ్ళు మూసివున్న గదిలో ఒంటరిగా ఉన్నట్టు చూస్తే, దయచేసి తలుపు కొట్టండి, ఆ గదినుంచి బయటికి తీసుకురండి, ఎందుకంటే మీ ఇంటిలో మూసివున్న తలుపు వెనక కూర్చోవలసిన అవసరం వాళ్ళకి లేదు. అలా చేస్తే, తర్వాతి రోజు ఇంటికి తిరిగి రాడేమోనని మీరు భయపడవచ్చు. మీరు, వాడు చర్చికి యవ్వనస్థుల కూడికకు నమ్మకంగా వెళ్తాడు, చాలా దైవ భక్తి గల పిల్లవాడు, కాబట్టి లోపల ఏ తప్పు చెయ్యడులే అనుకొని, అతని ప్రవర్తనని మన్నించవచ్చు.

తలిదండ్రులారా, యవ్వనస్థులైన మీ పిల్లలకి హార్మోనులు వుంటాయని గుర్తుంచుకోండి. మన చర్చిలో మన ప్రజలను “డి హార్మోనైజ్” (హార్మోనులు నిర్మూలించడం) చెయ్యం! కాబట్టి మీ పిల్లలు చర్చికి నమ్మకంగా వెళ్తుండడం నిజమే కావచ్చు, అయితే ఇంటివద్ద వాళ్ళ బాధ్యత మీదే. క్రైస్తవులుగా మనల్ని బైబిలు కోరే పవిత్రత, నిగ్రహం యొక్క ప్రమాణాల్ని ఆచరణలో పెట్టాలి. సంఘమేమో ఏది తప్పు ఏది ఒప్పు అనేది వాళ్ళకి చెప్పి తన కర్తవ్యాన్ని చేస్తుంది. కాని మీ పిల్లల్ని మూసివున్న తలుపుల వెనక వ్యతిరేక లింగ వ్యక్తితో కూర్చోడానికి అనుమతిస్తే, ఒక్క బలహీనమైన క్షణంలో, వాళ్ళ హార్మోనులు వాళ్ళు చర్చిలో విన్న ప్రసంగాలన్నిటినీ, వాళ్ల తలల మీద వుంచబడిన ప్రార్థనా హస్తాలనూ ఓడించగలవు. తలిదండ్రులు వాళ్ళ పిల్లలతో వ్యవహరించేటప్పుడు దృఢంగా ఉండాలి. లేకపోతే నీ ఇంటిలో దైవిక ప్రమాణాల్ని నెలకొల్పడంలో విఫలమైనట్టు ఒకరోజున గ్రహిస్తావు.

## *పెళ్ళైన జంటలు*

పెళ్ళైన జంటలుగా మనం మన జీవితంలో పవిత్రతను కాపాడుకోవాలి. భర్తలు భార్యలు ఒకరికి ఒకరు తప్పక కట్టుబడి వుండాలి. మనం క్రైస్తవులం, వెలుగు సంబంధులం! మనం మనం వైవాహిక జీవితంలో లైంగిక పవిత్రతకు నిగ్రహానికి కట్టుబడి వుండాలి. భర్తలు భార్యలు, మీ లైంగిక అవసరాలను మీ సొంత వైవాహిక బంధంలోనే తీర్చుకోవాలి. బయటవైపు చూడడం తిరస్కరించాలి. లోకంలోని ఇతరులు లైంగిక తృప్తికోసం బయటవైపు చూడవచ్చేమో కాని మనం భిన్నమైన వాళ్ళం. బైబిలు ఇలా చెప్తుంది,

**1 పేతురు 2:9**
***అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు***

నువ్వు నేను వెలుగు సంబంధులుగా బ్రతకడానికి చీకటిలోనుండి బయటికి పిలవబడ్డాం. మనం వెలుగై వున్నాము కాబట్టి మనం తప్పక వెలుగుయొక్క పిల్లలుగా నడవాలని బైబిలు చెప్తుంది. మనం మన చుట్టూ వున్న లోకానికి పూర్తి భిన్నంగా ఉండాలి. మనం పనిచేసేచోట, ఒక ఉద్యోగస్తునిగా, ఒక యజమానిగా, ఒక గృహిణిగా, మన చుట్టూ వున్నవాళ్లకన్నా పూర్తి భిన్నంగా వుండాలి. ఎందుకంటే దేవుడు మననుండి కోరేది అదే. ఒక యవ్వనస్తునిగా, యవ్వనురాలిగా, ఒక తల్లిగా తండ్రిగా, ఒక భర్తగా, ఒక భార్యగా, మనం భిన్నమైన వాళ్ళం. మనం మన జీవితంలో పవిత్రతకు కట్టుబడినవాళ్లం, దానిలో రాజీ పడేది లేదు. రాజీపడడం ఎల్లపుడూ బంధకాల్లోకి నడిపిస్తుంది. మన జీవితంలో రాజీపడడం మొదలుపెట్టిన రోజునుంచి, మనం మన సొంత చెరసాలల్లో చిక్కుకుపోవడం ఖాయం.

# ఆన్‌లైన్‌లో మాతో చేరండి

**ఇంగ్లీష్**

https://youtube.com/allpeopleschurchbangalore
https://instagram.com/allpeopleschurchbangalore
https://facebook.com/apcwo
https://youtube.com/apcbiblecollege
https://instagram.com/apcbiblecollege
https://youtube.com/APCMusicindia
https://www.youtube.com/@apc-free-christian-books
https://youtube.com/ChrysalisLifeCounseling
https://instagram.com/ChrysalisLifeCounseling

**హిందీ**

https://youtube.com/APCHindi
https://www.instagram.com/apc_bangalore_hindi

# నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.**

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. ***"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."*** **(రోమీయులకు 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా ప్రత్యక్షపరచుకొని పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

**"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమీయులకు 10:9).**

మీరు కూడా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.*

*ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు,*

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ **యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన**, ఒక కుటుంబ చర్చి, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చిగా**, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.
- ఒక **శిక్షణా కేంద్రంగా**, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.
- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్ధవంతమైన పరిచర్య చేస్తాము.
- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

APC లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్సనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

# ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Interpreting Scripture
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Praying in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work—Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

**యుక్తవయస్కులు**
**వ్యక్తిగత సర్దుబాట్లు**
**సంబంధాల సవాళ్లు**
**విద్యాసంబంధమైన వెనుకబాటు**
**పని సంబంధిత సమస్యలు**
**కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక**
**తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు**
**ప్రవర్తన రుగ్మతలు**
**వ్యక్తిత్వ లోపాలు**
**మానసిక / భావోద్వేగ సమస్యలు**
**ఒత్తిడి / ట్రామా**
**ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం**
**ఆధ్యాత్మిక సమస్యలు**
**జీవిత శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

**వెబ్‌సైట్**: **chrysalislife.org**
**ఫోన్:** +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
**ఇమెయిల్**: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు 'క్రైస్తవ నాయకుల సదస్సు' ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"ఆల్ పీపుల్స్ చర్చి"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

**Account Name:** All Peoples Church
**Account Number:** 50200068829058
**IFSC Code:** HDFC0004367
**Bank:** HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

***దయచేసి గమనించండి:*** *ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి* ***apcwo.org/give*** *ని సందర్శించండి.*

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.

**ధన్యవాదాలు, దేవుడు మిమ్మును దీవించుగాక!**

## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play







*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# निःशुल्क ऐप डाउनलोड करें:

**ऐप स्टोर या प्ले स्टोर में खोजें**
**"ऑल पीपुल्स चर्च (APCWO)"/**
**All Peoples Church Hindi**

Available on the App Store

ANDROID APP ON Google Play




*विश्वास को मजबूत करने और सुसमाचार साझा करने के लिए विभिन्न विषयों पर आधारित वचनों के टूलकिट।*
*उपदेशों, टीवी कार्यक्रमों, पुस्तकों, संगीत और बहुत कुछ से भरे संसाधन।*
*अगर आपको यह पसंद आए, तो*
***दूसरों को भी इसके बारे में बताएं!***

# ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల

**apcbiblecollege.org**

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (APC-BC)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో**: క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్**: ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్**: **apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

నీవు, నేను దేవుని “సొత్తైన ప్రజలం.” నువ్వు క్రైస్తవుడివైతే, విశ్వాసివైతే, దానికి నువ్వు అర్హుడివే! బైబిలు మనల్ని “ఏర్పరచబడిన వంశము, రాజులైన యాజక సమూహము, పరిశుద్ధ జనము, దేవుని సొత్తైన ప్రజలమని” పిలవడానికి కారణం ఏంటంటే, మనం తన ఆశ్చర్యకరమైన వెలుగులోకి పిలిచినవాని అద్భుతమైన గుణాలను, స్తుతులను ప్రకటించాలి, ప్రచురించాలి.

కాబట్టి, ప్రజలు క్రైస్తవులమైన మనల్ని చూసినప్పుడు, మనల్ని పిలిచిన దేవుడు ఎంతటి ఉత్తముడో, ధర్మాత్ముడో, సంపూర్ణుడో వారికి చూపించవలసిన అవసరం ఉంది.

మనం ఈ భూమి మీద ఉన్నది దేవుడు మంచివాడని

చూపించడం కోసమే!


All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org